# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న ప్రాజెక్టులు

## గోదావరి, కృష్ణా నదులకు పెరుగుతున్న వరదతో భద్రత అనిశ్చితి



**హైదరాబాద్,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులకు భారీగా వరద వస్తుండటంతో ప్రాజెక్టుల భద్రతపై అనిశ్చితి నెలకొంటున్నది. ప్రాజెక్టులు నిండుతున్న సంతోషం ఒకవైపు ఎన్‌డిఎస్‌ఏ హెచ్చరికల నేపథ్యంలో ఎప్పుడు ఏ ప్రాజెక్టుకు ఏం జరుగుతుందో అనే అభద్రత మరోవైపు నది పరివాహాక ప్రాంతంలో ప్రజలు కూడా అనిశ్చితికి గురవుతున్నారు.ఆగస్టు 10 సాయంత్రం తుంగ భద్రడ్యామ్ 33వ గేటు కొట్టుకొని పోవడంతో కొప్పాల్‌జిల్లా జలమయం అయింది. తెలంగాణ లోని అశ్వారావేపేట పెద్దవాగు జలాశయం కట్ట జూలై 18న 250 మీటర్ల నిడివితో గండిపడగా దానికి రూ.3.5కోట్లతో మరమ్మతులు చేయగా శుక్ర,శనివారాల్లో కురిసిన భారీవర్షంకు రింగ్ బండ్‌పై నుంచే వరద ప్రవహించగా మళ్ళీ గండి పడింది. గోదావరి నదిపైన మేడిగడ్డ కుంగుబాటు, సుందిళ్ల బ్యారేజి లీకేజిలు వంటి సంఘటనలు కడెం ప్రాజెక్టు అనుభవాలు మళ్ళీ వందలకారణంగా గుర్తుతెచ్చుకొని ఆందోళనచెందుతున్నారు. మహారాష్ట్రలో అతిపెద్ద భారీ వర్షాల కారణంగా వరద తెలంగాణ వైపు కొనసాగుతోన్నది. నదులు, వాగులు, ఉపనదులు పొంగి పొర్లుతున్నాయి.చెరువులు కుంటలు అలుగులు పారుతున్నాయి. నిజామాబాద్ జిల్లా కందకుర్తి వద్ద త్రివేణిసంగమం వద్ద గోదావరి పోటెత్తున్నది. మంజీర నదిలో కూడా వరద ప్రవాహం వడివడిగా పెరిగి పరుగులిడుతున్నది. గోదావరి నదిలో చారిత్రాత్మక శివాలయం త్రివేణిసంగమం వద్ద మునిగిపోయింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కు 2,51,250 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా కిందకు 2,65,853 క్యూసెక్కులు వదిలి వేస్తున్నారు. 40గేట్లు ఎత్తినారు. గతంలో గేట్లు మొరాయించడంతో వాటి మరమ్మతులు చేశారు. నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టులో గరిష్ఠంగా 7.6టిఎంసిలనీరు నిలుపుకొనేసామర్థ్యం ఉండగా అందులో 6.90 టిఎంసిల నీరు వచ్చిచేరింది. కడెం ప్రాజెక్టు గేట్లు 2022లో మొరాయించాయి దీనితో ప్రాజెక్టు పై నుంచి నీరు ప్రవహించి ఒకానొకక దశలో ప్రాజెక్టు కొట్టుకు పోతుందని అంతా భయపడ్డారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు, 5.46 కోట్ల రూపాయలు మరమ్మతుకు విడుదల చేసినా మరమ్మతులు పూర్తికాకపోవడంతో 1,2,3 గేట్ల నుంచి నీరు వృధాగా పోతున్నది. మరమ్మతులు పూర్తిగా చేయకపోవడంతో జలాశయంకు ప్రమాదం పొంచి ఉందని భావిస్తున్నారు. ఇక పోతే కృష్ణానదిపై నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులపై కూడా ఎన్‌డిఎస్‌ఏ ఆందోళన వ్యక్తం చేసింది. గత ఏడాది పెద్దగా వరద రాలేదు. శ్రీశైలం ప్రాజెక్టు 2020 జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ నిపుణుల బృందం సందర్శించి 6,7,8,9 గేట్ల వద్ద ఆప్రాన్‌ను బలోపేతం చేయాలని సూచించారు. ప్లంజ్‌పూల్‌ను కాంక్రీటుతో కప్పడానికి రూ.700 కోట్లు విలువైన ప్రతిపాదనలు చేశారు ఆ పనులు సరిగా జరగలేదు. శ్రీశైలంలో ప్రస్తుతం 210.51టిఎంసిలు నీరు నిలిచి ఉంది.శ్రీశైలం నుంచి 5,52,864 క్యూసెక్కుల నీరు కిందికి వదులుతున్నారు.

నాగర్జనసాగర్‌లో 312.05 టిఎంసిల నీరు గరిష్టంగా నిలుపుకొనే సామర్థ్యం ఉండగా 304.47 టిఎంసిలు నిలిచి ఉంది. అయితే అందులో 5,40,503 క్యూసెక్కులనీరు కిందికి నాగార్జుసాగర్ నుంచి వదులుతున్నారు. జూరాలలో 9.66టిఎంసిల నీరు నిలుపుకొనే సామర్థ్యం ఉండగా అందులో7.66టిఎంసిల నీరు నిలిచి ఉంది మొత్తం 62గేట్లు ఉన్నాయి. అయితే అందులో నాలుగు గేట్లకు మాత్రమే పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టారు. నీరు బయటికి రాకుండా రబ్బరు సీల్స్‌కూడా వేయలేదు. మొత్తంగా ఎన్‌డిఎస్‌ఏ నిపుణులు ప్రాజెక్టుల ఆపరేషన్ మేంటనెన్స్ తీరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రస్తుత సమయంలో వదర పెరుగుతూ గోదావరి కృష్ణా వాటి ఉపనదులపై ఉన్న ప్రాజెక్టులలో నీటి మట్టాలు పెరిగి జలకళ సంతరించుకోవడం ఒవైపు సంతోషం మరోవైపు ఆందోళన కలిగిస్తున్నది.



సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఉత్తర మండలం డిసిపి రష్మి పెరుమాల్

## కాపర్ వైర్లను దొంగిలించిన 14 మంది అరెస్టు

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** కాపర్ కేబుల్ వైర్లను చోరీ చేసిన 14మందిని బోయిన్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి రూ.10 లక్షల విలువ చేసే 120కిలోల వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం సికింద్రా బాద్ ఉత్తర మండలం డిసిపి రష్మిపెరుమాల్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఖమ్మం జిల్లాకు చెందిన వల్లపు వినోద్ (27), హయత్ నగర్, బం జారా కాలనీకి చెందిన బండారి వీరన్న (30), మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వేముల శ్రీను (22), గుంజ రాములు (23), సూర్యపేట, వేముల రాజేశ్ (19), మహబూబ్ నగర్‌తో పాటు మరో 8 మంది ముఠాగా ఏర్పడి బిఎస్ఎన్ఎల్‌కు చెందిన కాపర్ కేబుల్ వైర్ల చోరీకి పాల్పడుతున్నాడు. బోయిన్ పల్లి సెంటర్ పాయింట్ రోడ్డు మార్గంలో కాపర్ కేబుల్ వైరును బిఎస్ఎన్ఎల్‌లో పనిచేస్తున్న సిబ్బంది వలే డ్రెస్ కోడ్‌ను వేసుకొని రోడ్డు పక్కన వేసిన కాపర్ వైర్లను దొంగిలించి ఆటోలో ఎత్తుకెళ్ళారు. విషయం తెలుసుకున్న బిఎస్ఎన్ఎల్ ఎస్.డి.ఈ. మారుతీ గత నెల 13న బోయిన్‌పల్లి పోలీస్‌లకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు బోయిన్‌పల్లి సెంటర్ పాయింట్ నాలా వద్ద దొంగిలించిన కాపర్‌వైర్‌ను సీసీపు టేజీల ఆధారాలతో 14 మంది నింది తులతో పాటు 1 ఆటో రిక్షా, 2 ది ్వచక్రవాహనాలను స్వాధీ నం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నార్త్‌జోన్ అడిషనల్ డిసిపి అశోక్ కుమార్, బేగంపేట్ ఏసిపి గోపాలక్రిష్ణమూర్తి, బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మి నారాయణ, అడిషనల్ ఇనస్పెక్టర్ వి.సర్ధార్ నాయక్, ఎస్ఐ డి.తుల్జిరామ్‌లు పాల్గొన్నారు.

## స్మితకు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సెక్రటరీ సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితాసబర్వాల్‌కు హైకోర్టులో ఊరట లభించింది. స్మితా సబర్వాల్‌పై దాఖలైన పిటీషన్లను హైకోర్టు కొట్టివేసింది. సివిల్స్ ఎంపిక విషయమై పూజా ఖేద్కర్ వ్యవహారం నేపథ్యంలో దివ్యాంగులపై ఇటీవల సిత్మా చేసిన ఎక్స్ (ట్విట్టర్) పోస్టులు వివాదాస్పదమయ్యాయి. వలువురు స్మితాసబర్వాల్‌కు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిని పరిశీలించిన ధర్మాసనం ఈ పిటీషన్లకు విచారణ అర్హత లేదని పేర్కొంటూ కొట్టివేసింది.

## ఘట్‌కేసర్‌లో బీహార్ కూలీ అదృశ్యం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** బీహార్ కూలీ అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్‌లో చోటు చేసుకుంది. బీహార్ రాష్ట్రం గయాకు చెందిన పరమానందబింద్ (50) రెండు నెలల క్రితం పోచారం మున్సిపల్ యంనంపేట్‌కు తన కుటుంబసభ్యులతో వచ్చి ఉంటున్నాడు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు తన తోడల్లుడు శ్రీరామ్ బింద్‌తో కలసి పనిమీద ఘట్‌కేసర్ పట్టణానికి వచ్చారు. శ్రీరామ్ ఒక ఎయి ర్‌టెల్ సిమ్ తీసుకుందామని దుకాణంకు వెళ్లగా తన భామ్మర్థిని త్రాగి ఉన్నదని, అంబేద్కర్ చౌరస్తా వద్ద కూర్చొమని చెప్పి అరగంటలో తిరిగి వస్తానని చెప్పి పనిముగించుకొని రాగా పరమానందబింద్ కనిపించలేదు. దీంతో తన సడ్డకుడు శ్రీరామ్ బింద ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ సైదులు తెలిపారు.



## హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్‌రేసర్ అఖిల్‌కు ట్రోఫీ

### ఇండియన్ రేసింగ్ ఛాంపియన్ షిప్

**హైదరాబాద్, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** భారత్‌లో తొలిసారిగా నిర్వహించిన ఫార్ములా నైట్‌రేసింగ్‌లో హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్‌రేసర్ అఖిల్ అలీ భాయ్ సత్తాచాటారు. ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ 2024 ఎడిషన్‌లో భాగంగా జరిగిన ఫార్ములా-4 ఇండియన్ ఛాంపియన్‌షిప్ రెండో రేస్‌లో అఖిల్‌విజేతగా నిలిచాడు. చెన్నైలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్ట్రీట్ సర్క్యూట్‌లో ఆదివారంరాత్రి జరిగిన రేసును అఖిల్ అందరికంటే ముందుగా 30నిమిషాల 0.3.445 సెకన్లతో ఆగ్రస్థానంలో పూర్తి చేశాడు. తనకా రులో సమస్యల కారణంగా తొలిరేసును కోల్పోయిన అలీ భాయ్ రెండో రేసులో మాత్రం అద్భుతమైన ప్రదర్శన చేశాడు. నాలుగో స్థానం నుంచి పోటీని ఆరంభించిన అతను అద్భుతమైన నైపుణ్యం, మెరుపువేగంతో దూసుకెళ్ళి విజేతగా నిలిచాడు. అహ్మాదాబాద్ అపెక్స్ రేసర్స్ జట్టుకు చెందిన దివీనందన్ రెండోస్థానం, బెంగళూరు స్పీడ్‌స్టర్ రేసర్ జేడెన్ పెట్రియాట్ మూడోస్థానం లో నిలిచాడు. మరోవైపు ఇండియన్ రేసింగ్ రెండోరౌండ్‌లో స్పీడ్ డెమన్స్ ఢిల్లీ జట్టు రేసర్ అల్వారో పరాంటే, గోవా ఏసెస్ జేకే రేసింగ్ డ్రైవర్ రౌల్ హైమన్ అగ్రస్థానం సాధించారు. ఈపోటీలకు హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ యజమాని అక్కినేని నాగచైతన్య, బెంగాల్ టైగర్స్ జట్టు యజమాని,దిగ్గజ క్రికెటర్ సౌరవ్‌గంగూలీ హాజరయ్యారు.

## ఉర్దూ వర్సిటీలో నిధుల గోల్‌మాల్

### రూ.52లక్షలు దారిమళ్లించిన కాంట్రాక్టు ఉద్యోగి: రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

**గచ్చిబౌలి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ ఉర్దూ యూనివర్సిటీలో భారీ కుంభకోణం చోటుచేసుకుంది. ఉన్నతాధికారుల సంతకాలను పోర్జరీ చేసిన ఓ ఉద్యోగి ఏకంగా 52 లక్షల వర్సిటీ నిధులను దారి మళ్లించాడు. వర్సిటీ నిర్వాహకులు విషయం గమనించి రాయదుర్గం పోలీసులకు పిర్యాదు చేయడంతో ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. రాయదుర్గం పోలీసుల కథనం ప్రకారం గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలో జాకీర్ హుస్సేన్ అనే వ్యక్తి గత సంవత్సరం క్రితం కాంట్రాక్టు ఉద్యోగిగా చేరాడు. అకౌంట్స్ సెక్షన్‌లో పనిచేస్తున్న జాకీర్ హుస్సేన్ ఉర్దూ యూనివర్సిటీ అకౌంట్ సెక్షన్‌లో ఉన్న లోపాలను ఆసరాగా చేసుకొని భారీ కుట్రకు తెరలేపాడు. ఉన్నతాధికారుల సంతకాలను పోర్జరీ చేసి 52లక్షల రూపాయల నిధులను తన ఖాతాకు మళ్లించాడు.

ఇటీవల జరిపిన ఆడిట్‌లో ఈ కుట్రను యూనివర్సిటీ అధికారులు గుర్తించారు. దీంతో రాయదుర్గం పోలీసులకు పిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.జాకీర్ హుస్సేన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా వ్యవసాయ శిక్షణ: అగర్వాల్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** కృషి విజ్ఞాన కేంద్రాలు, వ్యసాయ విశ్వవిద్యాలయాల ద్వారా యువతకు శిక్షణ ఇస్తున్నట్లు భారత వ్యవసాయ పరిశోధనామండలి (ఐసీఏఆర్) డిప్యూటీ డైరక్టర్ జనరల్ డాక్టర్ ఆర్సీ అగర్వాల్ తెలిపారు. హైదరాబాద్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్‌నఅగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ్) 49వవ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

## రమామేల్కొటెకు రావిచెట్టు లక్ష్మీనర్సమ్మ స్మారక పురస్కార ప్రదానం

**నాంపల్లి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్రాంత ఐఎఎస్ అధికారి, భాషానిలయం గౌరవాధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన తెలుగు భాషానిలయంలోని రావిచెట్టు రంగారావు సభామందిరంలో జరిగిన కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి సభ్యురాలు సురభి వాణీదేవి భాషానిలయం ఉపాధ్యక్షుడు డా. కె.చంద్రప్రకాష్ రావు, గౌరవ కార్యదర్శి టి.ఉదయవర్లు, సహాయ కార్యదర్శి జి.నర్సింహమూర్తి తదితరులతో కలిసి రమా మేల్కొటెను ఘనంగా సత్కరించి భాషానిలయం భవన నిర్మాణదాత రావిచెట్టు లక్ష్మీనర్సమ్మ స్మారక పురస్కారం ప్రదానంచేసి తన గురువుకు పురస్కారమివ్వడం ఆనందంగా ఉందన్నారు.

ఈ సందర్భంగా డా. ఫణీంద్ర అధ్యక్షతన జరిగిన కవిసమ్మేళనంలో ప్రముఖ కవులు నాళేశ్వరంశంకరం, కె.శ్రీరాములు టి.రామమోహనరావు, సుందర రామకృష్ణ, ఎం.రాజేశ్వరరావు, వై.జ్ఞానప్రసూన పాల్గొని తమ కవితలను వినిపించారు. చివరిగా దాశరథి కుమార్తె ఇందిరకు భాషానిలయం పక్షాన 60వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

## సింగరేణిలో నిలిచిన బొగ్గు వెలికితీత

**హైదరాబాద్,సెప్టెంబరు2, ప్రభాతవార్త:** సింగరేణి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో బొగ్గు వెలికితీత నిలిచిపోయింది. దీంతో సింగరేణి సంస్థకు దాదాపు 15 కోట్ల రూపాయలకు పైగా నష్టం వాటిల్లినట్లు అంచనా. ప్రధానంగా ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల పరిధిలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి ఎక్కడికక్కడ ఆగిపోయింది.

## యువతకు డ్రగ్స్ మత్తు వదిలిస్తున్న ఎక్సైజ్ శాఖ

### టీజీ న్యాబ్‌తో జాయింట్ ఆపరేషన్ పబ్బులపై ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** తెలంగాణ నుండి డ్రగ్స్‌ను సమూలంగా తరిమేయాలన్న స్పష్టమైన ప్రణాళికతో ఎక్సైజ్ శాఖ ముందుకు సాగుతోంది. టీజీ న్యాబ్‌తో కలసి సంయుక్తంగా పకడ్బందీ కార్యాచరణ చేపట్టి యువతకు డ్రగ్స్ మత్తు వదిలిస్తున్నది. ఇందులో భాగంగా ఇటీవలి కాలంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని పబ్బులపై ఏకకాలంలో ఆకస్మిక దాడులు నిర్వహిస్తూ యువతలో దడ పుట్టిస్తున్నది. రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజామున 1 గంటల వరకు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని ప్రముఖ పబ్బులపై ఏకకాలంలో 25 ప్రత్యేక బృందాలతో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, స్టేట్ టాస్క్‌ఫోర్స్, టీజీ న్యాబ్ విభాగాలు సంయుక్తంగా దాడులు నిర్వహించాయి. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఆదేశాలతో జాయింట్ కమిషనర్ ఖురేషి పర్యవేక్షణలో ఈ దాడులు కొనసాగాయి.

## ఐసెట్-2024లో 28,572 సీట్లు: శ్రీదేవసేన

**హైదరాబాద్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కాలేజీల్లో సీట్ల భర్తీకి కోసం నిర్వహించిన ఐ సెట్-2024 కౌన్సెలింగ్‌లో 28,572 సీట్లు అందుబాటులో ఉన్నట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి 9 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. ఈ నెల 4 నుంచి 11 వరకు వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు.

## వర్షాల్లో అప్రమత్తంగా ఉండండి:మంత్రి సీతక్క

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. వరద ప్రాంతాల్లో సోమవారం పర్యటించిన మంత్రి అనసూయ బాధితులకు సహాయక చర్యలను సమీక్షించారు.

## రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన్న 66 రహదారులు

### రూ.954కోట్ల మర్మతుల అంచనావ్యయం తాత్కాలిక మరమ్మతులకు రూ.100కోట్లు

**హైదరాబాద్,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లోని బ్రిడ్జిలు కొట్టుకు పోతున్నాయి.353 వంతెనలపై నుంచి వాగులు వంకలు నదులు ప్రవహి స్తుండటంతో వాటి ఉనికిపై ఆర్‌అండ్‌బి అధికారులు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ 66రోడ్లు పూర్తిగా ధ్వంసమైనాయి. కొత్తగూడెం భద్రాద్రి జిల్లాలో 17 రోడ్లు దెబ్బతిన్నాయి.సూర్యపేట 11 రోడ్లు మహబూబాబాద్ జిల్లాలో 7రోడ్లు పూర్తిగా వర్షందాటికి దెబ్బతిన్నాయి.ఆర్అండ్‌బి అధికారులు క్షేత్రస్థాయిలో రోడ్లు, వంతెనల పరిస్థితిపై అంచనా వేస్తున్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అంచనా ప్రకారం తెలంగాణలో 117 గ్రామాలకు బాహ్యప్రపం చంతో సంబంధాలు తెగిపోయాయి. అత్యధికంగా మహబూబ్‌నగర్ జిల్లాలో 33 గ్రామాలకు వెళ్ళే రహదారులు దెబ్బతిన్నాయి.

## తెలుగు రాష్ట్రాలకు విరాళం ప్రకటించిన వెంకయ్యనాయుడు


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్2:** జల విలయంలో రెండు రాష్ట్రాలు విలవిల్లాడుతున్నాయి.ఈ వరదలపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు విచారం వ్యక్తం చేశారు. తనకు వచ్చే పెన్షన్ నుంచి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయనిధికి ఆయన విరాళం ప్రకటించారు. రూ. 5లక్షల చొప్పున సహాయాన్నిప్రకటించారు.ఆయన కుమారుడు, కూతురుకూడా రెండు రాష్ట్రాలకు రూ.2.5లక్షల చొప్పున విరాళం ఇచ్చారు. ఈ మేరకు ఆయన సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

## సహాయక చర్యల్లో పాల్గొనండి: రాహుల్

**హైదరాబాద్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** ఏపి, తెలంగాణ రాష్ట్రాల్లో వరదలపై ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ ట్విట్టర్ వేదికగా స్పందించారు. వరదల వల్ల ప్రాణాలుకోల్పోయిన కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఎడతెగని వర్షాల కారణంగా వరదలు తలెత్తి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తీవ్ర సంకట పరిస్థితులు ప్రజలు ఎదర్కొంటున్నారని ఎంతో మంది ఆత్మీయులను ఈ వరదల కారణంగా కోల్పోయారని వారి పరిస్థితి మనం సానుభూతితో అర్థం చేసుకొనిచేయూత ఇవ్వాలని రాహుల్ అన్నారు. వరద ప్రభావ ప్రాంతాలను సందర్శించి కాంగ్రెస్ కార్యకర్తలు సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

## వైఎస్‌కు నివాళులు అర్పించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్2:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఎం సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.



## ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపాల్‌ను అరెస్టు చేసిన సిబిఐ

**కోల్‌కత్తా, సెప్టెంబరు 2:** కోల్‌కత్తా ఆర్జీకర్ ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్‌ను సిబిఐ అరెస్టు చేసింది. రెండువారాలపాటు ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నించినఅనంతరం సిబిఐ ఆయన్ను అరెస్టుచేసింది. ఆయన హయాంలో ఆర్థిక పరంగా అవకతవకలు జరిగాయని వీటిపైనా విచారణ జరిపేందుకు సిబిఐ సిద్ధం అయింది.

## ‘హెల్మెట్ లేకుండా స్కూటర్‌పై మొసలి’

**గాంధీనగర్, సెప్టెంబరు 2:** గుజరాత్‌కు చెందిన ఒక వీడియో ఒక పట్టాన నమ్మేలా లేదు. ఈ వీడియోను చూసిన వారంతా తెగ ఆశ్చర్యపోతున్నారు. భారీ వర్షాలకు నదిలో నుంచి మొసళ్లు బయటకు రావడాన్ని చూసిన జనం అలాంటి మొసలి స్కూటర్‌పై వెళ్లడాన్ని చూసి కంగుతింటున్నారు. ఈ వీడియోలు ఇద్దరు యువకులు స్కూటర్‌పై వెళుతుండటాన్ని చూడవచ్చు. వారి మధ్య ఓ మొసలి కూడా ఉంది. ఒకరు స్కూటర్ నడుపుతుండగా, మరొకరు ఆ భారీ మొసలిని ఒడిలో పెట్టుకుని కూర్చున్నారు. కుక్కలను, పిల్లులను ఇలా స్కూటర్‌పై ఎక్కించుకుని తీసుకుని వెళ్లడాన్ని ఎప్పుడో ఒకప్పుడు చూసిఉంటారు. కానీ ఇలా మొసలిని బండిపై తీసుకువెళ్లడాన్ని ఎప్పుడూ చూడలేదని ఈ వీడియో చూసినవారు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ వీడియోను మైక్రో బ్లాగింగ్ ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో షేర్ చేశారు. ఈ వీడియో క్యాప్షన్‌లో వడోదరలోని విశ్వామిత్ర నది




నుంచి బయటకు వచ్చిన ఒక మొసలిని ఇద్దరు యువకులు స్కూటర్‌పై ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కార్యాలయానికి తీసుకెళ్లారు అని రాసి ఉంది. ఈ వీడియోను చూసిన ఒక యూజర్ మొసలిని నీటిలో నుంచి బయటకు తీసి, దాని నోటిని తాడుతో కట్టేస్తే అది బలహీనపడిపోతుంది అని రాశారు. మరొక యూజర్ సోదరుని ధైర్యానికి వందనం అని రాయగా, ఇంకొకరు హెల్మెట్ లేకుండా స్కూటర్‌పై మొసలి ఎలా వెళుతుంది? అని రాశారు.

## లాసెట్‌లో 5363 మందికి సీట్ల కేటాయింపు

### నేటి నుంచి 6 తేదీ వరకు కాలేజీల్లో చేరాలి: అడ్మిషన్ల కన్వీనర్ రమేష్ బాబు

**హైదరాబాద్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 6324 సీట్లు అందుబాటులో ఉం డగా వాటిలో 5363 సీట్లను కేటాయించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడత సీట్ల కేటాయింపును సోమవారం(సెప్టెంబర్ 2న) చేశారు. 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సులో కన్వీనర్ కోటాలో 6324 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటి కోసం 14,817 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వారిలో 5363 మందికి సోమవారం మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. సీటు పొందిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ట్యూషన్ ఫీజు చెల్లించి నేటి(సెప్టెంబర్ 3) నుంచి 6 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది.

## చెరువుల సర్వేలు ముమ్మరం చేయండి: సర్ఫరాజ్ అహ్మద్

**హైదరాబాద్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** చెరువుల పరిరక్షణలో భాగంగా, సర్వేలను ముమ్మరం చేయాలని హెచ్‌ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఏడు జిల్లాల కలెక్టర్‌లో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆగస్టు 1వ తేది నుంచి ప్రారంభమైన సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రాథమిక నివేదిక, తుది నివేదికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.సర్వే చేసినవి 65, విడుదల చేసివని 269,తుది నివేదిక 30, పరిశీలనలో ఉన్నవి 239, ఫైనల్ నోటిఫికేషన్ 51,ఫైనల్ నోటిఫికేషన్‌పరిశీలనలో ఉన్నవి 51.

## హైదరాబాద్‌లో ఆగని వానలు, రహదారులను వదలని వరదనీరు: ట్రాఫిక్‌కు తిప్పలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో వరుసగా మూడవ రోజు కూడా వర్షం కురిసింది. ఈ వర్షం కారణంగా అనేకచోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమవగా ప్రధాన రహదారులపై పలుచోట్ల వరదనీరు వుండడంతో ట్రాఫిక్ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వానలు జనజీవనాన్ని స్తంభింపచేయగా వరద నీరు రోడ్లపైనే నిలిచి వుండడంతో పలుచోట్ల వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డారు. కాగా కబ్జాలకు గురైన నాలాలను సర్కారు కొత్తగా ఏర్పాటు చేసిన హైడ్రా తొలగిస్తుండడంతో రాబోయే రోజుల్లో పరిస్థితులు మారే అవకాశం వుందని నిపుణులు చెబుతున్నారు.

**హైడ్రా చర్యలతో నాలాలకు పూర్వ వైభవం, వరదనీరు వెళ్లే అవకాశం:** ఇదిలావుండగా గ్రేటర్ పరిధిలో చెరువులతో పాటు నాలాల ఆక్రమణలను హైడ్రా తొలగిస్తుండడంతో రాబోయే రోజుల్లో వరదనీరు రోడ్లపై వుండకుండా సాఫీగా నా లాలలో వెళ్లే అవకాశం వుందని నిపుణులు అంటున్నారు. రాంనగర్‌తో పాటు పలు ప్రాంతాలలో హైడ్రా ఇప్పటికే నాలాల ఆక్రమణలు, చెరువుల్లోని కబ్జాలను తొలగించడం తెలిసిందే.

## నష్టం జరిగాక సమీక్షలు చేస్తే ఏం లాభం: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్2:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్లక్ష్యంతో వేలాది మంది నిరాశ్రయులయ్యారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కెటిఆర్ ట్విట్టర్ వేదికగా విమర్శించారు. రాష్ట్రానికి భారీ వర్షం సూచన ఉందని కేంద్రం ముందే అలర్ట్ చేసినా ముంద జాగ్రత్త చర్యలు తీసుకోలేదు. జరగాల్సిన నష్టం జరిగిన తర్వాత సమీక్షలు చేస్తే ఏంలాభం?అని కెటిఆర్ విమర్శలు గుప్పించారు. వరదల్లో మరణించిన వారి కుటుంబాలకు రూ.25లక్షల పరిహారం, ఖమ్మంలో నష్టపోయిన కుటుంబాలకు రూ.లక్ష చొప్పున ఇవ్వాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు.




## ఘనంగా ఎల్ఐసిలో వార్షికోత్సవం

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ఎల్ ఐసీ వార్షికోత్సవం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. సౌత్ సెంట్రల్ జోన్ కార్యాలయంలో సోమవారం జోన్ మేనేజర్ పునీత్ కుమార్ జెండా ఎగురవేశారు. ఇందులో ఆయన మాట్లాడుతూ 1956లో 5 కోట్ల రూపాయల మూలధనంతో ప్రారంభమైన ఎల్ఐసీ ఇప్పుడునప్రపంచంలోనే నెంబర్ వన్ ఇన్సూరెన్స్ బ్రాండ్ స్థాయికి ఎదిగిందన్నారు. ఈ సంస్థలో దాదాపు 98 వేల మంది ఉద్యోగులు, 14 లక్షల కంటే ఎక్కువ మంది ఏజెంట్లతో దేశంలోనే అందరికీ అందు బాటులో సేవలు అందిస్తోందని చెప్పారు. 2023-24లో 6 కొత్త ప్లాన్‌లను ప్రారంభించగా, అందులో జీవన్ ఉత్సవ్ వినూత్న ఉత్పత్తి అవా ర్డును గెలుచుకుందని తెలిపారు ఉద్యోగులందరూ సంస్థ అభివృద్ధి కోసం పునరంకితం కావాలని ఉద్బోధించారు.

